జనహృదయ నేతకు ఘన నివాళి

జనహృదయ నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహాలకు, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వైఎస్సార్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ముఖ్యంగా రైతాంగానికి ఆయన పెద్దపీట వేశార న్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి అనేక పథ కాలతో పేద కుటుంబాల్లో వెలుగులు నింపాడని కొనియాడారు.

- సాక్షి నెట్‌వర్క్



గార్ల: సీతంపేటలో..



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ రాజు, తదితరులు



గార్ల: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కేసముద్రం: ఇనుగుర్తిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కేసముద్రంలో..



కొత్తగూడ: నివాళులర్పిస్తున్న నాయకులు



బయ్యారం: గంధంపల్లిలో..



గూడూరు: గుండెంగలో..



మరిపెడ: నివాళులర్పిస్తున్న నాయకులు



నెల్లికుదురు: చిన్ననాగారం గ్రామంలో..



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న గుగులోతు రాములునాయక్, తదితరులు



నర్సింహులపేట: వంతడపలలో...

క్లుప్తంగా

చోరీ నిందితుల అరెస్ట్



పెద్దవంగర: మండలంలోని చిట్యాల గ్రామంలో చోరీకి గురైన బంగారం, వెండి ఆభరణాలు రికవరీ చేసి పోలీసులు కేసును చేదించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నిందితులను, రికవరీ వస్తువులను మీడియా ముందు ప్రవేశపెట్టి ఎస్సై రాజు వివరాలు వెల్లడించారు. మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన ఈదురు లచ్చమ్మ ఇంట్లో గత నెల 28న రూ.42 వేలు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తులో అదేగ్రామానికి చెందిన ఈదురు నవీన్, నగేష్‌లను నిందితులుగా గుర్తించి, విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపాడు. వారిని రిమాండ్‌కు తరలించామని ఎస్సై పేర్కొన్నాడు.

ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలి

తొర్రూరు రూరల్: ఆయిల్‌పామ్ సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని ఏడీఏ శోభన్ బాబు అన్నారు. మండలంలోని వెంకటాపురంలో వ్యవసాయశాఖ అధికారులు ఆయిల్‌పామ్ సాగును పరిశీలించారు. ఈసందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందిస్తుందని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రవితేజ, రైతులు పాల్గొన్నారు..

రాష్ట్రస్థాయి స్ఫూర్తి పురస్కారానికి ఎంపిక



కురవి: భారత్ వికాస్ పరిషత్ తరపున రాష్ట్ర స్థాయి స్ఫూర్తి పురస్కారానికి కురవి జెడ్పీ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న స్వప్న ఎంపికయ్యారు. శనివారం హైదరాబాద్‌లో ఉపాధ్యాయురాలు స్వప్నను ఘనంగా సత్కరించారు.

వైభవంగా శోభాయాత్ర



తొర్రూరు: పట్టణంలోని కృష్ణ మందిర ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శ్రావణమాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. దానిలో భాగంగా పట్టణంలో కలశాలతో శోభాయాత్ర చేపట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు స్థానికులతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. అర్చకులు కొల్లావజ్జుల రమేష్‌శర్మ శాస్త్రోక్తంగా కలశ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మాశెట్టి జమున, స్వరూపరాణి, మోహన్‌రెడ్డి, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

తులసీ నారాయణుడు



మహబూబాబాద్ రూరల్: శ్రావణ మాసం పూజా వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు ఎంవీ.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం తులసీ మాలలతో శోభాయమానంగా అలంకరించి పూజలు చేశారు.

విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు

కేసముద్రం: మండల కేంద్రంలోని శ్రీ గోవిందమాంబ శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శనివారం శ్రీ అభయాంజనేయస్వామి ఉష్ణము, నవగ్రహ దేవతామూర్తుల విగ్రహాలు, ద్వార పాలకుల విగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన, శ్రీ చక్ర యంత్ర ప్రతిష్ఠాపన, శిఖర కలశస్థాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మంగారి తండా అసోసియేషన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రూ.30,116 విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టు శ్రీను, మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ మర్రి రంగారావు, వద్దిరాజు దేవేందర్, వెంకన్న పాల్గొన్నారు.

శంకుస్థాపన పూజలు



డోర్నకల్: మండలంలోని తొడేళ్లగూడెం గ్రామంలో శనివారం ముత్యాలమ్మతల్లి ఆలయ పునఃప్రతిష్ఠానన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామంలో నూతన బొడ్రాయి ప్రతిష్ఠతోపాటు ముత్యాలమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణం కోసం శంకుస్థాపన పూజలు నిర్వహించారు.

రైతులకు అందని నష్టపరిహారం

కేసముద్రం: 20 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఏం సహాయం చేసిందని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లిరవి అన్నారు. శనివారం కేసముద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఆవుల కట్టయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఆకేరు, మున్నేరు, పాకాలతోపాటు చిన్నచిన్న వాగులు పొంగిపొర్లాయని, దాంతో వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని తెలిపారు. రైతులకు నష్టపరిహారం ఇంత వరకు చెల్లించలేదని తెలిపారు. సమావేశంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, కందాల రంగయ్య, జారకిరాములు, నేరెళ్ల బలరాం పాల్గొన్నారు.

ఇనుగుర్తికి '108' ఏర్పాటు

కేసముద్రం: ఇనుగుర్తి మండలానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన నిధుల నుంచి నూతనంగా 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. ప్రాణాలను కాపాడేందుకు రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర తన స్వగ్రామమైన ఇనుగుర్తికి వాహనం ఏర్పాటు చేయడంపై ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

సదరం స్లాట్ బుకింగ్ తేదీలు ఖరారు

పెద్దవంగర: దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపునకు మీసేవాలో స్లాట్ బుక్ చేసుకోవాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈనెల 06, 20, 27 తేదిల్లో కొత్తగా సదరం క్యాంపులకు స్లాట్‌లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందుకు గాను మీసేవాలో 450 స్లాట్లు బుక్ చేసుకోవచ్చని, 13 తేదీన రెన్యూవల్, రీఅసిస్‌మెంట్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, మెడికల్ క్యాంపునకు హాజరుకావాలో స్లాట్‌బుక్ చేసి వివరాలతో కూడిన స్లాట్ బుకింగ్ రశీదును మీసేవాలో అందజేస్తారని వివరించారు. దరఖాస్తుదారులు సంబంధిత డాక్టర్ పరీక్షలు నిర్వహించి తరువాతే సదరం సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు

మెగా డీఎస్సీ ప్రకటించాలని దీక్ష



కేసముద్రం: దీక్షలో కూర్చున్న ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు

కురవి: మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని గుడి సెంటర్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్, కాంగ్రెస్ నాయకుడు బాలగాని శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఎస్ఎస్‌యూఐ డోర్నకల్ నియోజకవర్గ అధక్షుడు బానోత్ రమేష్‌నాయక్ మాట్లాడుతూ.. 25వేలతో మెగా డీఎస్సీ వేయాలని, ప్రమోషన్ల ఖాళీలను చూపించాలని, ఆర్ట్, క్రాఫ్ట్ ఖాళీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.



కురవి: దీక్ష ప్రారంభిస్తున్న శ్రీనివాస్

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలంటూ శనివారం మండల కేంద్రంలో ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన దీక్షను చేపట్టారు. ఈసందర్భంగా పీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రూనాయక్, సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పెరుమాండ్ల చరణ్‌గౌడ్ మాట్లాడుతూ.. 25వేలతో మెగా డీఎస్సీని వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు సముద్రాల మహేష్, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, కేసముద్రం సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరం

తొర్రూరు రూరల్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సట్ల నాగలక్ష్మి కోరారు. మండలంలోని చెర్లపాలెం గ్రామంలో బాల వికాస వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మారపు కిరణ్, వైద్యులు నిఖిత్, వైద్య సిబ్బంది స్వరాజ్యం, కృష్ణవేణి, సుభాష్ పాల్గొన్నారు.

టికెట్ కేటాయించాలి

కేసముద్రం: నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎరుకల సామాజిక వర్గానికి చెందిన తనకు టికెట్ కేటాయించాలని రాయపురం సాంబయ్య కోరారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఇన్‌చార్జ్ కట్ల పాపయ్య, మండల అధ్యక్షుడు వెంకన్న, ఎల్లయ్య పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ తనిఖీ

డోర్నకల్: మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తొర్రూరు ఆర్డీఓ నర్సింహారావు శనివారం పరిశీలించారు. గొల్లచర్ల, వెన్నారం, ఉయ్యాలవాడ, తొడేళ్లగూడెం, ముల్కలపల్లి తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను పరిశీలించిన అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు బీఎల్ఓలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీఓ చలపతిరావు, ఆర్ఐ రామా, బీఎల్ఓ రమణమూర్తి పాల్గొన్నారు.

గూడూరు: మండలంలోని 51 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా తహసీల్దార్ అశోక్‌కుమార్ తనిఖీ చేశారు.

నెల్లికుదురు: మండలంలోని నైనాల, తారాసింగ్ బావి తండా, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాలల్లో



గార్ల: తనిఖీ చేస్తున్న తహసీల్దార్ స్వాతిబిందు

పోలింగ్ కేంద్రాలను ప్రత్యేక ప్రచారంలో భాగంగా తహసీల్దార్ రాజు శనివారం పరిశీలించారు.

గార్ల: 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటుహక్కు కోసం పోలింగ్ కేంద్రాల్లో విధిగా దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కె.స్వాతిబిందు సూచించారు. మండలంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ చేశారు.

చదువుకున్న పాఠశాలకు చేయూత



పాఠశాలకు బీరువాలను బహూకరిస్తున్న వెంకట్రామ్, రాజేశ్వర్

డోర్నకల్: చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు శనివారం చేయూతనందించారు. డోర్నకల్ జెడ్పీ హెచ్ఎస్‌లో విద్యనభ్యసించిన గుగులోత్ వెంకట్రామ్ ప్రస్తుతం హైదరాబాద్ ఎస్‌బీఐలో డిప్యూటీ మేనేజర్‌గా, మరో పూర్వపు విద్యార్థి ఇదే పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తుండగా మరో విద్యార్థి శివకుమార్ ఖమ్మం ఎస్‌బీఐలో విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలకు వెంకట్రామ్ రూ.50వేలతో మూడు కుట్టు మిషన్లు, రెండు అల్మారాలు అందించగా, రాజేశ్వర్, శివకుమార్‌తోపాటు వారి మిత్రుడు అశోక్ రూ.50వేలతో ఇతర సామగ్రిని కొనుగోలు చేసి అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం మరియామాణిక్యం, వార్డు కౌన్సిలర్ కాలా సురేందర్‌జైన్, ఉపాధ్యాయులు శ్యాంబాబు, సునీల్, కమల పాల్గొన్నారు.

అమృతవాటిక నిర్మాణానికి మట్టి సేకరణ

డోర్నకల్: ఢిల్లీలో పవిత్ర అమృతవాటిక నిర్మాణం కోసం ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరిస్తున్నామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో సేకరించిన మట్టితో పాతడోర్నకల్ హనుమాన్ టెంపుల్‌లో పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ.. మేరీ మాటీ–మేరీ దేశ్ కార్యక్రమంలో భాగంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి గ్రామాల నుంచి మట్టిని సేకరించి అమృత వాటిక నిర్మాణ చేపట్టి ప్రజల్లో దేశభక్తిని పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుగులోత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు బుల్లెట్ కృష్ణ, సీహెచ్‌వీ మనోహర్, బాసాని నాగేశ్వర్‌రావు, దేవా, గణేష్‌నాయక్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

కేసు నమోదు

నెల్లికుదురు: దాడిచేసిన ఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపారు. శనివారం ఎస్సై మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గూడెల్లి సుమన్ ఓ కిరాణం షాపు ముందు ఉండగా ఆదే గ్రామానికి చెందిన హెచ్ శ్రీను మద్యం తాగి అతని వద్దకు వచ్చి అంబర్ పెట్టమని అడుగగా లేదన్నాడు. దీంతో కోపంతో సుమన్‌పై శ్రీను పక్కనే ఉన్న బీరు సీసాతో తలపై దాడి చేశాడు. గాయాలైన సుమన్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

నర్సింహులపేట: మండలంలోని కౌసల్యదేవిపల్లిలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. కౌసల్యదేవిపల్లి శివారు ఆకేరు వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారంతో శనివారం తనిఖీ చేయగా ట్రాక్టర్లను పట్టుకొని పీఎస్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఎస్‌జీఎఫ్ సెక్రటరీగా శంకర్‌నాయక్



మరిపెడ: మరిపెడ జోన్ ఎస్‌జీఎఫ్ సెక్రెటరీగా శంకర్‌నాయక్‌ను సభ్యులు ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక సీతారాంపురం ప్రభుత్వ పాఠశాలలో శనివారం మరిపెడ జోనల్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ఈనెల 20లోపు జోనల్ స్థాయి క్రీడలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ విద్య, ఉపాధ్యాయులు తూనం పుష్పలీల, బయగాని రామ్మోహన్, మాధవి, పద్మావతి, అవారి శ్రీనివాస్, రాజకుమారి, మహేశ్వరి, వెంకటరెడ్డి, రవీందర్, మల్లయ్య, రాంబాబు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలి



కురవి: వాతావరణ కాలుష్యాన్ని తగ్గించాలని, అడవులను పెంచాలని సీరోలు మండలం కాంపల్లి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కె.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో ఎంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడేవిధంగా ఎర్త్ క్లబ్‌లు పనిచేయాలని సూచించారు. ఎర్త్ క్లబ్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు జె.కృష్ణాకర్ పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



గూడూరు: జిల్లా కేంద్రంలోని కోర్టులో ఈనెల 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పెండింగ్ కేసుల్లో ఉన్న ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై రాణాప్రతాప్ కోరారు. మండల కేంద్రంలోని పీఎస్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా కేసుల్లో ఉండి కోర్టుల చుట్టూ తిరిగే వారు నేషనల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి



మహబూబాబాద్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వార్డు కౌన్సిలర్ డౌలాగర్ స్వాతి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో శనివారం హరితహారంలో భాగంగా ప్రతి ఇంటికి కౌన్సిలర్ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్పీ సరిత, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

వెదురు బొంగు స్వాధీనం



కొత్తగూడ: అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న వెదురు బొంగును కొత్తగూడ ఫారెస్ట్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని జంగవానిగూడెం, ఓటాయి అటవీ ప్రాంతంలో తనిఖీ చేస్తున్న ఫారెస్ట్ సిబ్బందికి భారీగా వెదురు బొంగు డంప్ కనిపించింది. ట్రాక్టర్లలో డంప్ చేసిన వెదురు బొంగును ఫారెస్ట్ రేంజ్‌కు తరలించారు. దాని విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని ఎఫ్ఆర్వో వజ్రహత్ తెలిపారు. కాగా వెదురు అక్రమ తరలింపు వెనుక ఫారెస్ట్ అధికారుల హస్తం ఉన్నట్లు మండలంలో చర్చ జరుగుతోంది.

సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

గంగారం: మండలానికి గత అసెంబ్లీ సమావేశాల్లో జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని కోరుతూ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే ధనసరి అనసూయ (సీతక్క) కోరుతూ మంత్రి సబిత ఇంద్రారెడ్డి వినతిపత్రం అందించగా స్పందించిన మంత్రి జూనియర్ కళాశాల మంజూరు చేయడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సీతక్కకు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర, సర్పంచ్‌లు చింత సారక్క బక్కయ్య, ఈసం సమ్మయ్య, మద్దల సాంబయ్య, సారలక్ష్మీ కాంతారావు, ఉపసర్పంచ్ సారయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అవకాశమివ్వండి

తొర్రూరు: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అవకాశమివ్వాలని పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కోరారు. శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో పలు పార్టీలకు చెందిన నాయకులు నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో తొర్రూరు మాజీ వార్డు సభ్యుడు జంజిరాల మనోహర్, శ్రావణిలతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు చెవిటి సదాకర్, సోమ రాజశేఖర్, కుషాల్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన వారితో ఝాన్సీరెడ్డి